క్లుప్తంగా

ఎంపీటీసీ స్వాతిని పరామర్శించిన పీవీఎల్

పాలకోడేరు: ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స అనంతరం ఇంటికి చేరిన పాలకోడేరు ఎంపీటీసీ కొత్తపల్లి స్వాతి, ఆమె భర్త శివను మంగళవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు పరామర్శించి, ఆయన ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ ఎంపీటీసీ ఇంటికి వెళ్లి భార్యాభర్తలకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు ఎంపీటీసీ సభ్యులు కె నాగలక్ష్మి, షేక్ పాపా సాహెబ్, కాటూరి శాంతకుమారి, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, భూపతి రాజు వంశీకృష్ణంరాజు, పాలా రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

లఖింపూర్ ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఉండి: ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో రైతుల మరణానికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కోనాల భీమారావు,సీఐటీయు జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్ అన్నారు.2021 అక్టోబర్ 3న నలుగురు రైతుల మరణాలకు కారకుడైన కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రా కుమారుడు ఆశీష్ మిశ్రాపై ఎటువంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు తీసుకోకపోవడంపై కేంద్ర రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మంగళవారం ఉండిలో బ్లాక్‌డే నిర్వహించారు. కేంద్ర మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిశెట్టి వెంకట్రావు, ధనికొండ శ్రీనివాస్, సనపల శ్రీనివాస్,కోనా గొల్లయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాల్ని రద్దు చేయాలి

ఆకివీడు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను నష్టపరిచే విధంగా నల్ల చట్టాల్ని తీసుకువచ్చిందని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ పట్టణ కమిటీ కార్యదర్శి కె.తవిటినాయుడు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా రైతులు నల్ల చట్టాలపై చేస్తున్న ఆందోళనలో భాగంగా మంగళవారం స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో సీఐటీయూ నిరసన వ్యక్తం చేసింది. ఆయన మాట్లాడుతూ కేంద్రం చట్టాల్ని రద్దు చేసినట్లు చెప్పి మోసగించిందని ఆరోపించారు. బీజేపీ చర్యల్ని తీవ్రంగా ఖండించి, నిరసనలు వ్యక్తంచేసి, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీ.రాంబాబు, ఎన్.సత్యనారాయణ, బీ.అప్పలనాయుడు, నాగరాజు, జీ.ఆదినారాయణ, ఎం.సత్యం, పీ.అచ్చియ్య పాల్గొన్నారు.

పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

ఆకివీడు: వైఎస్సార్ సీపీ ఆకివీడు మండల కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన అన్యెం కృష్ణ మంగళవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజును మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ వానపల్లి బాబూరావు, వైఎస్సార్‌సీపీ గుమ్ములూరు గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), దేవస్థానం చైర్మన్ అన్యెం శ్రీనివాసరావు, కూసంపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ కళాశాల డైరెక్టర్‌గా జగపతిరాజు


ఎం జగపతిరాజు

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా ఎం జగపతిరాజును నియమిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్‌వర్మ ఆదేశాలు జారీ చేశారు. జగపతిరాజు 42 ఏళ్లుగా ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో అధ్యాపకునిగా, సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా పని చేసి ఐదేళ్ల క్రితం కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత నెల 30న పదవీ విరమణ చేశారు. జగపతిరాజు సేవలను గుర్తించి డైరెక్టర్‌గా నియమించారు. జగపతిరాజును పలువురు అభినందించారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


భీమవరం అర్బన్: దొంగపిండిలో వైద్య పరీక్షల రిపోర్టు అందజేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


ఆకివీడు : సిద్ధాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో బీపీ పరీక్ష చేస్తున్న ఏఎన్ఎం, ఆశ వర్కర్లు


కాళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి బీపీ పరీక్ష చేయించుకుంటున్న పీవీఎల్

భీమవరం అర్బన్: ఆరోగ్యమే మహా భాగ్యమని రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అనంతర ప్రభుత్వాలు ఆరోగ్య శ్రీని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. నేడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ప్రభుత్వాలు ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు పెట్టిన బకాయిలను చెల్లించి ఊపిరి పోశారన్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ వైద్య సేవలు అందించేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతి ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల కల్పన, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటు, ఇంటి వద్దే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుస్తున్నారని వివరించారు. నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలతోపాటు మందులు ఉచితంగా అందిస్తున్నారని, అవసరమైతే మెరుగైన వైద్యం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ కోరారు.

కాళ్లలో..

కాళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్ష అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. కాళ్ల మండలం దొడ్డనపూడిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అన్ని వైద్య సదపాయాలు కలిపించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బంది వల్ల వైద్య సదుపాయం అందక ఇబ్బంది అవస్థలు పడకూడదన్న ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు, మందులు అందిస్తారని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యులతో మాట్లాడి వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఈ శిబిరంలో రోగులకు వివిధ పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉండి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ నాయకులు గుండా సాయి, చెన్నం శెట్టి దేవి ప్రసాద్, ఎంపీటీసీ జగన్, తారకం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశ వర్కర్లు, సచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం పెదపుల్లేరు సచివాలయ పరిధిలో పెదపుల్లేరు, చిన పుల్లేరు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పీవీఎల్ ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, సర్పంచ్‌లు కరణం పార్వతి వెంకటేశ్వర్లు, పెన్మత్స సావిత్రమ్మరామరాజు, ఎంపీటీసీ రాయి రావులమ్మ, బ్యాంక్ చైర్మన్ గుల్లా అప్పన్న, కలిదిండి సీతారామరాజు, సత్యనారాయణరాజు, యడ్ల సత్యనారాయణ, గ్రామపార్టీ అధ్యక్షుడు పప్పల రాంప్రసాద్, పాటూరి దొరబాబు, కలిదిండి సుబ్బతాతరాజు, పరసు రాంబాబు, వీసం లచ్చమ్మ, కమ్మిలి గణేష్‌వర్మ, పుచ్చల పరశురాం, అంగర రాంబాబు, రాయి సతీష్, డాక్టర్ పంజా ధర్మతేజ్, పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం పాలకోడేరులోని ప్రాథమిక పాఠశాల-1లో నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ నరసింహారాజు వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చినమిల్లి రంగం నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ లీలా లక్ష్మి, భీమవరం నుంచి వచ్చిన వైద్యులు ఎస్ సాయి సింధు, ఎస్ రంగారావు, కంటి వైద్య నిపుణులు కే ఎస్ రాజాబాబు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్టు అధికారి సుగుణ రాజు పరిశీలించారు. ఉపసర్పంచ్ దెందుకూరి వెంకట రాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు, మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు భూపతి రాజు వంశీ కృష్ణంరాజు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొక్కా రాంబాబు, విస్సాకోడేరు సొసైటీ అధ్యక్షుడు గెద్దం జోషి, దొడ్డి యోహాను, షేక్ పాపా సాహెబ్, పాలా రాధాకృష్ణ, కాటూరి శాంత కుమారి పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే

ఆకివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నట్టు ఏఎన్ఎం ఎం.వెంకటలక్ష్మీ చెప్పారు. మండలంలోని సిద్ధాపురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించామని చెప్పారు. గ్రామంలోని ప్రజలకు రోగ నిర్ధారణకు రక్త పరీక్షలు నిర్వహించి, మందులు అందించినట్టు తెలిపారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఎస్.చిట్టిబాబు, ఇందుకూరి నారాయణరాజు మాట్లాడుతూ ఈ నెల 10న స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సచివాలయ పరిధిలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు తెలిపారు.

వడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం


వీరవాసరం : వడ్డిగూడెంలో వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ బాబు

వీరవాసరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు అన్నారు. వడ్డిగూడెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వడ్డిగూడెం గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొబ్బనపల్లి సర్పంచ్ గూడూరి ఓంకార్, వడ్డిగూడెం సర్పంచ్ సైదు శ్రీనివాస్, గొలగాని సత్యనారాయణ, నూకల కనకారావు, మతల కాశి, వీరవల్లి శ్రీనివాస్, బొల్లెంపల్లి శ్రీను, పి.జ్యోతి, సుజాత రాణి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ వినయ్‌కు అభినందనలు



డాక్టర్ వినయ్‌ను అభినందిస్తున్న, ఎమ్మెల్యే శ్రీనివాస్, మండలి చైర్మన్ మోషేన్‌రాజు

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా నియమితులైన ప్రముఖ ఈఎన్‌టీ డాక్టర్ యర్రంశెట్టి వినయ్‌కుమార్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ డాక్టర్ వినయ్‌ను అభినందించి డాక్టర్స్ విభాగం నుంచి పార్టీకి మంచి సేవలు అందించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలన్నారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును వినయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మోషేన్‌రాజు డాక్టర్ వినయ్‌ను అభినందించారు. పార్టీకి మంచి సేవలు అందించాలని సూచించారు.

ఆర్థిక, రాజకీయ సమానత్వానికి కృషి


భీమవరంలో నీలిజెండాను ఆవిష్కరించిన దృశ్యం

సాక్షి, భీమవరం: దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధనకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భవించిందని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు అన్నారు. సంఘం ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరం అంబేడ్కర్ సెంటర్‌లో నీలిజెండాను ఆవిష్కరించారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో నాటి నుంచి నేటి వరకు రాజీలేని పోరాటం చేస్తున్నట్టు క్రాంతి బాబు తెలిపారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని వాపోయారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి రెండెకరాల భూమిని కేటాయించాలన్నారు. మనువాద మతోన్మాదుల కుట్రలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు అందరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కె.బాలస్వామి, రాజు, ప్రసాద్, ఆనంద్ బాబు, లక్ష్మయ్య, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన


భీమవరంలో రైతు సంఘం ర్యాలీలో మాట్లాడుతున్న బాబూరావు

సాక్షి, భీమవరం: సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రకాశంచౌక్ వరకు నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ 2021 అక్టోబర్ 3న లికింపుర్ ఖేర్‌లో శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై కారుతో తొక్కించి మరణాలకు కారణమైన ఆశీస్ మిశ్రా బయట తిరుగుతున్నారని, రైతులు తమపై పెట్టిన తప్పుడు కేసులు చుట్టూ తిరిగే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై పెట్టిన తప్పుడు కేసులు రద్దు చేయాలని, అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, బి.వాసుదేవరావు, లంకా కృష్ణమూర్తి, చెల్లబోయిన రంగారావు, జక్కంశెట్టి సత్యనారాయణ, దండు శ్రీనివాసరాజు, ఎం వైకుంఠరావు, రైతు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిస్కస్‌త్రోలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని

నరసాపురం రూరల్: ఇటీవల పెదతాడేపల్లి భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్‌లో నరసాపురం మండలం ఎల్బీచర్ల హైస్కూల్ విద్యార్థిని కె.నాగ రిషిత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి డిస్కస్‌త్రో పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం హైస్కూల్‌లో నాగ రిషితను వ్యాయామ ఉపాధ్యాయుడు కేవీ శేఖర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.రామకృష్ణ అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత


భీమవరం 29వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): వాడవాడలా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం 29వ వార్డు ప్రకాష్ నగర్ ఎస్టీ కాలనీలో రూ.66.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తోన్న జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని వివరించారు. ప్రజల సూచన మేరకు సలహాలు మేరకు పూర్తిస్థాయిలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నానని చెప్పారు. సుమారుగా రూ.40 కోట్లతో భీమవరం నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన తాగు నీటి సమస్యను పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, అర్హులందరికీ ఇంటి స్థల పట్టాల పంపిణీ, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పిప్పళ్ల నాని, గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు ఎలకల ధర్మారావు, ఉయ్యూరి వెంకయ్య, నాగిడి జయలక్ష్మి, తలారి హనుమంతరావు, నందమూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ప్రారంభం

భీమవరం అర్బన్: గొల్లవానితిప్ప గ్రామంలో రూ.16.60 లక్షలతో కొత్త కాలనీలో నిర్మించి అంతర్గ జీఎస్‌బీ రోడ్లను ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. జగనన్న కాలనీలో రూ.20.90 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జగనన్న కాలనీలకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కలిస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవాని, ధనం జయరాజు, పంచాతీయ రాజ్ డీఈ స్వామి నాయుడు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, తిరుమాని శ్రీను, జల్లా కొండయ్య, గుద్దటి రామారావు, బుద్దాల రామకృష్ణ, పెనుమాల నరసింహస్వామి, గుద్దటి సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, రామాయణం కృష్ణమూర్తి, రొక్కాల నాగమణి, కముజు వరలక్ష్మి, రేవు పూర్ణచంద్రరావు, బస్వాని స్వామి, రేవు రాంబాబు, బాలకృష్ణ, అంద్రాజు వెంకటరాజు, నాగిడి తాతయ్య, అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని భీమవరం మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణాన్ని సుందరీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భీమవరం పురపాలక సంఘంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని, వర్క్ ఆర్డర్లు ఇచ్చి పనులు ప్రారంభం కానివి వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ పి.త్రినాథ్‌రావు, ఏసీపీ పి.గౌరు, డీఈ కె.అప్పలరాజు, డీఈ శ్రీనివాస్, రెహమన్, ఏఈలు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల్లో గ్రామ సభలు

వీరవాసరం: మండలంలోని గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, తాగునీరు తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో ఆయా సిబ్బంది వివరించారు. గ్రామస్తుల పేర్కొన్న అంశాలతో గ్రామ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదింపజేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో గూడూరి ఓంకారం, గెద్దం భారతి, చికెలే మంగతాయారు, వీరవల్లి శ్రీనివాసరావు, బీసెట్టి లక్ష్మి, నల్లమల్లి వేణుక,దాసరి మహాలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు యువత


మాదివాడలోని యువతకు వాలీబాల్ కిట్‌ను అందజేసిన పుప్పాల పండు, అంబటి రమేష్

ఆకివీడు: యువతను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు చెప్పారు. స్థానిక మాదివాడలోని అంబేడ్కర్ యువజన సంఘానికి అంబటి రమేష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను మంగళవారం అందజేశారు. సంస్థ చైర్మన్ మాజీ ఎంపీటీసీ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ యువత అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. తమ సంస్థ ద్వారా యువ క్రీడాకారులకు క్రీడా సామగ్రి, క్రీడాదుస్తులు, షూ వంటివి అందజేస్తున్నట్లు చెప్పారు. యువత ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాన్ని కేటాయించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజుకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.